క్లుప్తంగా

మహిళలపై దాడులను అరికట్టాలి



మహాసభలో మాట్లాడుతున్న ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని

జంగారెడ్డిగూడెం: దేశ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.దుర్గా భవాని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక చిట్టూరి గణేశ్వరరావు టౌన్ హాల్ నందు ఏలూరు జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. ఈ మహాసభ వరక శ్యామల కుమారి, కొండేటి బేబీ, కరాటం సీతా మహాలక్ష్మి అధ్యక్షత వహించారు. సీనియర్ మహిళా సమాఖ్య నాయకురాలు మన్నవ లక్ష్మీ సౌభాగ్యం మహిళా సమాఖ్య జెండా ఆవిష్కరించారు. మణిపూర్ ఘటనలో మృతి చెందిన మృతులకు కొద్దిసేపు మౌనం పాటించారు. ఈ సందర్భంగా దుర్గా భవాని మాట్లాడుతూ మహిళా సమాఖ్య సుదీర్ఘ పోరాటం వల్ల స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు వచ్చినట్లు తెలిపారు. ఈ నెల 17, 18, 19 తేదీల్లో నంద్యాలలో 15వ రాష్ట్ర మహిళా సమాఖ్య మహాసభలు నిర్వహిస్తున్నామని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, మహిళా సమాఖ్య సభ్యులు మన్నవ యామిని, అడ్డగర్ల లక్ష్మి ఇందిర, మదిని జగదాంబ, మావూరి విజయ తదితరులు పాల్గొన్నారు.

నేడు మహా పడిపూజోత్సవం

కొయ్యలగూడెం: కన్నాపురంలో బుధవారం మహా పడిపూజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బుట్టాయిగూడెం రోడ్డులోని ఎస్సార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి పోలవరానికి చెందిన మల్లికార్జున గురుస్వామి, గుంటూరు జిల్లా పల్నాడుకు చెందిన కుమార గురుస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారన్నారు. 18వ పడిపూజ కార్యక్రమం సందర్భంగా వెయ్యి మందికి పైగా మాలాధారణ భక్తులను ఆహ్వానించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఘనంగా సహకార వారోత్సవాలు

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని శ్రీనివాసపురం సొసైటీ వద్ద 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. సొసైటీ చైర్మన్ పోల్నాటి బుచ్చిరాజు వారోత్సవాల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చిరాజు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సొసైటీ ద్వారా అందించే సేవలను, సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఎస్‌పీ సంయుక్త, కె.దుర్గమ్మ, సంఘ సీఈవో ఎలికే సరేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సవరణ చట్టాన్ని రద్దుచేయాలి

జంగారెడ్డిగూడెం: పర్యావరణాన్ని విధ్వంసం చేసే 2023 అటవీ సంరక్షణ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని పీడీఎస్‌ఓ ఎన్‌వైఎస్ ఆధ్వర్యంలో 16న జంగారెడ్డిగూడెంలో జరిగే జిల్లా సదస్సును విజయవంతం చేయాలని పీడీఎస్‌ఓ నాయకులు పిలుపునిచ్చారు. పీడీఎస్‌వో ఆధ్వర్యంలో మంగళవారం జంగారెడ్డిగూడెంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో, రామచంద్ర, వివేకానంద, కాత్యాయని తదితర కళాశాలలో ఈమేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పీడీఎస్‌ఓ జిల్లా కార్యదర్శి సవలం మోహన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్‌పాస్‌ల అందజేత

జంగారెడ్డిగూడెం: రోమన్ క్యాథలిక్ మిషన్ సోషల్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెంలోని ఆర్‌సీఎం చర్చ్ ఆవరణలో విభిన్న ప్రతిభావంతులకు ఆర్టీసీ బస్సు పాసులు అందజేశారు. ఏలూరు మైత్రాసనం సోషల్ సర్వీస్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఫాదర్ ఇమ్మానుయేలు మాట్లాడుతూ మంగళవారం నిర్వహించిన ఈ ప్రత్యేక శిబిరంలో 250 మంది విభిన్న ప్రతిభావంతులకు బస్సు పాసులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్‌రావు, స్థానిక ఆర్‌సీఎం చర్చ్ విచారణ గురువులు ఫాదర్ కె.క్యాబ్ కుమార్, ఫాదర్ చిన్ను, బెనర్జీ, సిస్టర్ అమలారాణి తదితరులు పాల్గొన్నారు.

చేతి సమస్యలకు విర్డ్‌లో ఉచిత వైద్యం

ద్వారకాతిరుమల: స్థానిక విర్డ్ ఆస్పత్రిలో ఈనెల 24, 25 తేదీల్లో చేతి సమస్యలకు ఉచిత వైద్యాన్ని అందించనున్నట్టు ఆస్పత్రి ట్రస్ట్ చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా మంగళవారం తెలిపారు. ప్రముఖ అంతర్జాతీయ హ్యాండ్ సర్జన్ డాక్టర్ భాస్కరానంద్ కుమార్ రోగులకు ఈ సేవలను అందిస్తారన్నారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు జరుపుతారన్నారు. పోలియో, ఇతర అన్ని రకాల చేతి సమస్యలతో బాధపడేవారు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు, అలాగే పేర్లు నమోదు చేసుకునేందుకు సెల్ నెంబర్ 85002 63149 ద్వారా సంప్రదించాలని ఆయన సూచించారు.

నేడు సర్వసభ్య సమావేశం

కొయ్యలగూడెం: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆర్.బేబీ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు అధికారులు హాజరుకావాలన్నారు.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలన



కుక్కునూరు: కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



లింగపాలెం: ములగలంపాడులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు



ద్వారకాతిరుమల: ఎం.నాగులపల్లిలో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

కుక్కునూరు: ప్రజల ముంగిటకే ప్రభుత్వ పాలనను తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. దాచారం సచివాలయ పరిధిలో మంగళవారం ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. పల్లెకుపోదాం కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బాలరాజు మాట్లాడుతూ తన పాలనలో మీకు మేలు జరిగిందని భావిస్తేనే ఓటు వేయండి అని కోరిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. అందుకే రాష్ట్రానికి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సి అవసరం చాలా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఒక్క దాచారం పంచాయతీ పరిధిలోనే రూ.18 కోట్లు ప్రజల ఖాతాలలో నేరుగా సంక్షేమ పథకాల రూపంలో అందించడం జరిగిందన్నారు. టీడీపీ హయాంలో చేసిన తప్పిదాలు, తీసుకున్న తప్పుడు నిర్ణయాల కారణంగానే నిర్వాసితులు ఇప్పటికి ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ముంపు నిర్వాసితుల త్యాగాలను దృష్టిలో ఉంచుకునే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలు, పాత భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం తీసుకున్న వారి భూములకు ఎకరాకు రూ.5 లక్షల ప్యాకేజీ ఇచ్చేందుకు జగనన్న హామీ ఇచ్చారన్నారు. 2024 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో జగనన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మంగళవారం దాచారం పంచాయతీలోని రావికుంట, నెమలిపేట, దాచారం, బెస్తగూడెం, ఊటబోరు, మొద్దులగూడెం, రామన్నగూడెం తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామాల్లో ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బాలల దినోత్సవం సందర్భంగా నెమలిపేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులతో ముచ్చటించి వారికి చాక్లెట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుంజా నాగేశ్వరావు, వైస్ ఎంపీపీ గాడిద రామచంద్రం, ఎంపీటీసీలు సోడే సాదు, కుండా సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదిరాజు వెంకన్నబాబు, మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, రావు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం జగనే మళ్లీ సీఎం కావాలి

ద్వారకాతిరుమల: పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ఎం.నాగులపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే తలారి ముందుగా గ్రామంలో పర్యటించి ప్రజలతో మమేకమై, సమస్యలపై ఆరా తీశారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఆ తరువాత దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అలాగే ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, వాటికి వెచ్చించిన నగదు తదితర వివరాలతో కూడిన ప్రదర్శనా బోర్డును ఆవిష్కరించారు. రాత్రి గ్రామంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, వైస్ ఎంపీపీ ఓగిరాల చంద్ర, సర్పంచ్ యంత్రపాటి సునీల్ తదితరులున్నారు.

ఆంధ్రాకు సీఎం జగన్ ఎంతో అవసరం

జంగారెడ్డిగూడెం: రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దాలంటే అది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని, ఆంధ్రప్రదేశ్‌కు సీఎం జగన్ ఎంతో అవసరం అని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. పట్టణంలోని 8వ సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. వైస్ చైర్మన్ ముప్పిడి అంజి, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు, కౌన్సిలర్‌లు కంచర్ల గీతాకుమారి, తడికమళ్ల మురళి, ఎల్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చొప్పరామన్నగూడెంలో...

కొయ్యలగూడెం: ఆంధ్రాకు జగనన్నే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని మంగళవారం చొప్పరామన్నగూడెం గ్రామంలో నిర్వహించారు. జగనన్న సచివాలయాల మండల కోఆర్డినేటర్ నూకల రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీపీ గంజిమాల రామారావు వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ తాడిగడప రామకృష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, తగరం ఆశీర్వాదం, గుడిగుంట్ల సత్యనారాయణ, కోనపోము రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్: మైసన్నగూడెంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ సింగుదాసు హైమావతి, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, ఎంపీడీవో కె.విజయ్ ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ లబ్ధి

లింగపాలెం: పారదర్శకంగా సంక్షేమ పథకాలు పేదలకు చేరాలంటే మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహనరెడ్డి రావాలని ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అన్నారు. ములగలంపాడులో మంగళవారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల లబ్ధి వివరాలను తెలియజేసే బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు సాయిబాబు, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరరావు, అన్నపనేని శాంతరావు పాల్గొన్నారు.

కామవరపుకోట: నాలుగున్నరేళ్లలో అందించిన సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు మరలా సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనే కోరుకుంటున్నారని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడత రమేష్ బాబు అన్నారు. మంగళవారం కేఎస్ రామవరంలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. మద్ది ఆంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ కేసరి సరిత భాస్కర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజ, ఎంపీటీసీలు మేడంకి పద్మ, పోలిమెట్ల ప్రశాంత్, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సచివాలయ కన్వీనర్ బోనాల సీతారత్నం పాల్గొన్నారు.

చింతలపూడి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని భట్టువారిగూడెం సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలోని ఒక్కో సచివాలయం పరిధిలో సుమారు రూ.40 కోట్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరిగినట్లు చెప్పారు. సభలో సంక్షేమ పథకాల బోర్డును మాజీ సొసైటీ అధ్యక్షుడు ఎ సుబ్బారావు ఆవిష్కరించారు. నగర పంచాయతీ కమిషనర్ ఎస్ రాంబాబు, సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు, ఆతుకూరి సుబ్బారావు, బి.ప్రసాద రాజు, గఫూర్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమం జగనన్న లక్ష్యం

బుట్టాయగూడెం: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని లక్ష్మణుడుగూడెం సచివాలయం వద్ద ఏపీకి జగనన్న ఎందుకు కావాలంటే.. కార్యక్రమం మంగళవారం జరిగింది. బాలరాజు వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి మరింత జరుగుతుందని చెప్పారు. పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, జెడ్పీటీసీ మొడియం రామతులసి, సర్పంచ్ మడకం రామలక్ష్మి, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎలీజా

చింతలపూడి: పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని యర్రగుంటపల్లి సచివాలయంలో మంగళవారం ఎమ్మెల్యే ఎలీజా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుల్లిమెల్లి రాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎలీజా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం వైఎస్ జగన్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. మీ ఇంట్లో మేలు జరిగితేనే నాకు ఓటు వేయండి లేకపోతే వద్దు అని ధైర్యంగా చెప్పేదమ్మున్న నాయకుడు జగనన్న అన్నారు. రాష్ట్రానికి మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను మండల సచివాలయ కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు ఎమ్మెల్యేతో కలిసి ఆవిష్కరించారు. సచివాలయాల మండల కన్వీనర్ టి.శ్రీనివాసరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి, సర్పంచ్ టి.రాణి, యండపల్లి సర్పంచ్ యడ్ల మోహన్‌రావు, యర్రంపల్లి ఉప సర్పంచ్ జంగా చెన్నకేశవరెడ్డి, తుల్లిమెల్లి కుటుంబరావు, ఎస్.శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ ఈఓపీఆర్డీ మురళి కృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి

కామవరపుకోట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించడంతో, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మంగళవారం కామవరపుకోటలో ఆయన విలేకరులతో మాట్లాడారు.



జంగారెడ్డిగూడెం: 8వ వార్డు సచివాలయం వద్ద సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరించిన దృశ్యం



కామవరపుకోట: కేఎస్ రామవరంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



చింతలపూడి: భట్టువారిగూడెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



మైసన్నగూడెంలో సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు



కొయ్యలగూడెం: రామన్నగూడెంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న దృశ్యం

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలి



చింతలపూడిలో నెహ్రూకు నివాళులర్పిస్తున్న నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు

చింతలపూడి: గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చి అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని నగర పంచాయతీ కమిషనర్ ఎస్.రాంబాబు అన్నారు. చింతలపూడి శాఖా గ్రంథాలయంలో మంగళవారం 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు వెళ్లే నిరుద్యోగులు గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మిరియాల దిలీప్, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, గ్రంథాలయాధికారి ఎస్ వర్మ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: గ్రంథాలయాలు విజ్ఞానపు భాండాగారాలు అని రోటరీ క్లబ్ అధ్యక్షుడు విశ్వనాథశర్మ పేర్కొన్నారు. కన్నాపురం రోడ్డులోని శాఖా గ్రంథాలయ 56వ వారోత్సవాలు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మేకల వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. లైబ్రేరియన్ యు.రాముడు ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి, చాచా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

లింగపాలెం: గ్రంథాలయ వారోత్సవాలను ధర్మాజీగూడెం శాఖా గ్రంథాలయంలో ఎస్సై పి.చెన్నారావు, లింగపాలెంలో హెచ్‌ఎం ఎం.శ్రీధర్ ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ధర్మాజీగూడెం, లింగపాలెం గ్రంథాలయ పాలకులు సీహెచ్‌వీ రమణ, ఎస్‌ఏ లతీఫ్, గ్రంథాలయ కమిటీ సభ్యులు ప్రకాశరావు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల: స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి గుర్రం బంగారుపాప ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి సర్పంచ్ కుంటం స్వర్ణలత పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జంగారెడ్డిగూడెం రూరల్: లక్కవరం శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచ్ గెల్లా వెంకట రమణ ప్రారంభించారు. నెహ్రూ చిత్రపటానికి సర్పంచ్ వెంకట రమణ, ఎస్సై దుర్గా మహేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప సర్పంచ్ నిమ్మ రామకృష్ణ, సొసైటీ చైర్మన్ బడి దుర్గారావు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మ గురునాధరెడ్డి, గ్రంథాలయాధికారి రియాజ్, ఎ.నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

కార్తీక మహోత్సవాలు ప్రారంభం



జంగారెడ్డిగూడెం రూరల్ : మద్ది క్షేత్రంలో కార్తీక మహోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎలీజా



పోలవరం రూరల్: పట్టిసీమ శివక్షేత్రంలో అన్న ప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి క్షేత్రంలో కార్తీక మాస మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక మహోత్సవాలను ప్రారంభించారు. కార్తీక మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో మద్ది ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆదాయం రూ: 2,71,679 వచ్చినట్లు, 3 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించినట్లు ఈవో కొండలరావు తెలిపారు. తొలుత ఎమ్మెల్యే ఎలీజాకు ఆలయ ఈవో ఆకుల కొండలరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ఎమ్మెల్యేకి ఈవో శేషవస్త్రాన్ని కప్పి సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందజేశారు. అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం అన్నసమారాధనలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. సర్పంచ్ గుబ్బల సత్యవేణి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, ఎంపీటీసీ కొయ్య రమారెడ్డి, మద్ది ఆలయ మాజీ చైర్మన్ కేసరి సరిత, వైఎస్సార్ సీపీ నాయకులు మల్నీడి బాబి, గురజాల పార్థసారథి, జెట్టి దుర్గమ్మ పాల్గొన్నారు.

క్షేత్రపాలకుని ఆలయంలో..

ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయానికి ఉపాలయమై, క్షేత్రపాలకునిగా విరాజిల్లుతోన్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక మాసోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శివదేవునికి అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ విశేష అభిషేకాలు జరిపారు. ఆలయ ఆవరణలోని ఉసిరి చెట్ల వద్ద పలువురు మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. రాత్రి ఆలయ ధ్వజస్తంభం వద్ద అర్చకులు గణపతి పూజ, పుణ్యహావచన జరిపారు. అనంతరం ఆలయ ఈఓ వేండ్ర త్రినాధరావు సతీమణి భాగ్యలక్ష్మి ఆకాశ దీపాన్ని ఎగురవేశారు.

పట్టిసంలో అన్నప్రసాద వితరణ

పోలవరం రూరల్: పట్టిసం శివక్షేత్రంలో కార్తీకమాసం సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిత్యాన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థానం ఈవో ఎస్.సంగమేశ్వర శర్మ తెలిపారు. దేవస్థానం వద్ద ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి మంగళవారం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్తీకమాసం మొదటి రోజు కావడంతో భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానమాచరించి శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామిని, క్షేత్రపాలకుడైన భావన నారాయణ స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. మండలంలోని పోలవరం, పాత పట్టిసీమ, కొత్త పట్టిసీమ, గూటాల గ్రామాల్లో గోదావరి నదీ తీరంలోని అధిక సంఖ్యలో భక్తులు మంగళవారం తెల్లవారుజామున గోదావరి నది స్నానమాచరించి కార్తీక దీపాలను వెలగించారు. నదీ సమీపంలోని దేవాలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరిలో కార్తీక దీపాలను వదిలారు.

ముగ్గురిపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: నడక దారిలో వ్యర్థాలు వేస్తూ, కులం పేరుతూ దూషిస్తూ తనను ఇబ్బంది పెడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అక్కంపేటకు చెందిన ఈపిచర్ల భూషణం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అక్కంపేటకు చెందిన ఈపిచర్ల భూషణం తల్లికి ప్రభుత్వం 5సెంట్లు స్థలం ఇచ్చి, స్థలం మంజూరు చేసింది. సదరు ఇంటికి 10 అడుగులు దారి కూడా కేటాయించారు. అయితే భూషణం ఇంటి పక్కనే ఉన్న వాసిరెడ్డి దుర్గారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వాసిరెడ్డి మంగతాయారు దారిని ఆక్రమించి కంచె వేసి, మా ఇంటి పక్కన మీరు ఉండవద్దని ఇబ్బందులు పెట్టేవారు. దీనిపై గతంలో జంగారెడ్డిగూడెం ఆర్డీవోకు భూషణం ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారించిన ఆర్డీవో కంచెను తొలగించారు. ఈ క్రమంలో గత ఆగస్టు నెలలో వారు భూషణంపై మళ్లీ కులం పేరుతో దూషిస్తూ కొట్టి గాయపరచడం, దారిలో నడకుండా వ్యర్థాలను వేస్తూ ఇబ్బందులకు గుర్తిచేస్తుండడంతో మంగళవారం భూషణం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



చింతలపూడిలో నిర్వహించిన బాలల దినోత్సవంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మధుబాబు

చింతలపూడి: విద్యార్థి దశనుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి సి మధుబాబు తెలిపారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మధుబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధ ప్రాథమిక విద్యను అమలు చేస్తూ అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. 14 ఏళ్లలోపు పిల్లలను పనుల్లో పెట్టుకుంటే కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

మంచి పౌరులుగా జీవనం సాగించాలి

జంగారెడ్డిగూడెం: విద్యార్థి దశలో శ్రద్ధగా విద్యనభ్యసించినవారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని జంగారెడ్డిగూడెం జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కేఎస్ఎస్ రాజేశ్వరి తేజస్వి అన్నారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక లయోలా స్కూల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీలో విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అచ్యుత శ్రీనివాసరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.

జంగారెడ్డిగూడెం రూరల్: గొల్లగూడెం ఎంపీపీ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు పంగం శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ద్వారకాతిరుమల: గుణ్ణంపల్లి జిల్లాపరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులు నవంబర్ 14 ఆకారంలో కూర్చున్నారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు డి.వరప్రకాశం ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయుడు వై.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని ఉర్దూ పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. మానవత సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం నిర్వహించారు.